www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

అక్రమ షెడ్ లకు ఆదర్శం

## దుండిగల్ మున్సిపాలిటీ..!




3

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 19 | శనివారం | 17 - 05 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

# విద్యుత్ రంగానికి దిశానిర్దేశం

- పెట్టుబడులు వెల్లువెత్తిన నేపథ్యం
- విద్యుత్తు డిమాండ్ పెరుగుదల
- మూడు సంవత్సరాల విద్యుత్తు ప్రణాళిక
- క్లీన్ ఎనర్జీ, ఫ్లోటింగ్ సోలార్‌పై దృష్టి
- అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలో గతంలో ఎన్నడూ లేనంతగా విద్యుత్తు డిమాండ్ పెరగడంతో, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్తు సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అభివృద్ధి చర్యలు, పారిశ్రామిక విస్తరణ నేపథ్యంలో విద్యుత్తు డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉండటంతో దీన్ని ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించాలన్నారు.

తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటికే రికార్డు స్థాయిలో పెట్టుబడులు వచ్చాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగం, గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్రాజెక్టులు (మెట్రో, ఎలక్ట్రిక్ వెహికిల్స్) వృద్ధి చెందుతున్నందున, విద్యుత్తు అవసరాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు.





ఇందుకోసం పునరుత్పాదక విద్యుత్తుపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది విద్యుత్తు డిమాండ్ 9.8 శాతం పెరిగింది. 2024లో అత్యధికంగా 17,162 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. 2025-26 నాటికి ఇది 18,138 మెగావాట్లకు, 2034%-%35 నాటికి 31,808 మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఇదే సమయంలో విద్యుత్తు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించడంలో తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి ప్రశంసించారు. రాబోయే మూడు సంవత్సరాల్లో విద్యుత్తు

2లో..



48 గంటల్లో ఆరుగురు

## ఉగ్రవాదులు హతం

– కాశ్మీర్ లోయలో భద్రతా బలగాల సంయుక్త చర్యలు

తొలిఅడుగు, డెస్క్ : కశ్మీర్ లోయలో భద్రతా బలగాలు ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపాయి. గత 48 గంటల్లో చేపట్టిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో ఆరుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు సైన్యం, జ మ్మూ కశ్మీర్ పోలీసులు,

2లో..

మన రఫేల్ దెబ్బకు

## ధరకు రెక్కలు



రఫేల్ జెట్లను తయారుచేస్తున్న సంస్థ డసో ఏవియేషన్ స్టాక్ మార్కెట్‌లో దూకుడు

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ రక్షణ రంగ సంస్థ, రఫేల్ యుద్ధ విమానాల తయారీదారు డసో ఏవియేషన్ షేర్లు పారిస్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పరుగులు పెడుతున్నాయి.

2లో..

లేడీ అఘోరీ నన్ను

## బలవంతం చేసింది



తొలిఅడుగు, హైదరాబాద్ : తనను పెళ్లి చేసుకుని వాడుకుని వదిలేసిందంటూ కరీంనగర్‌కు చెందిన ఓ మహిళ ఆందోళన బాటపట్టింది. గత కొన్ని రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో లేడీ అఘోరి పేరు మార్మోగిపోతుంది. అఘోరి లీలలు ఒక్కోటి వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే తాంత్రిక పూజల పేరుతో ఓ మహిళ వద్ద నుంచి భారీగా డబ్బులు వసూలు చేసిన కేసులో జైలులో రిమాండ్‌లో ఉంది. ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న అఘోరిపై మరో కేసు నమోదయ్యింది. ఈసారి అత్యాచారం కేసు ఫైల్ కావడం గమనార్హం. ఈ కేసు కరీంగనర్ జిల్లా, కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేశారు.లేడీ అఘోరి తనకు బలవంతంగా

2లో..

విత్తన కంపెనీలకు

## వార్నింగ్ ఇచ్చిన మంత్రి సీతక్క

రైతులకు నష్టపరిహారం చెల్లించకపోతే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం



తొలిఅడుగు, హైదరాబాద్ : వనదేవతల వారసురాలు కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ మంత్రి సీతక్క శుక్రవారం హైదరాబాదులోని అగ్రికల్చర్ డైరెక్టరేట్ కార్యాలయంలో విత్తన కంపెనీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. వాజేడు, వెంకటాపూర్ మండలాలతో పాటు కన్నాయిగుడెంలో నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు పూర్తి పరిహారం చెల్లించాలని కంపెనీ ప్రతినిధులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ పక్షంలో కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టి,

2లో..

ఎవరెస్ట్ పర్వతంపై

## భారతీయుడి మృతి



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: ఎవరెస్ట్ పర్వతారోహణకు వెళ్లిన భారతీయుడు సుబ్రతా ఘోష్ (40) గురువారం మృతి చెందారు. శిఖరాగ్రానికి చేరుకున్న ఘోష్ ఆ తరువాత కింద వచ్చే క్రమంలో హిల్లరీ స్టెప్‌కు దిగువన

2లో..




పిల్లలమర్రిలో అందాల

## భామల పర్యటన

తొలిఅడుగు, మహబూబ్‌నగర్: మహబూబ్‌నగర్ జిల్లాలోని పిల్లలమర్రిలో ఇవాళ(శుక్రవారం) మిస్ వరల్డ్ పోటీదారులు పర్యటించారు. వారికి సంప్రదాయ నృత్యాలతో కళాకారులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి, మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, జీఎంఆర్, వీర్లపల్లి శంకర్, చిట్టెం పర్ణికారెడ్డి పాల్గొన్నారు.

2లో..

తిరంగా యాత్రలో ప్రతి

## ఒక్కరూ పాల్గొనాలి



తొలిఅడుగు, హైదరాబాద్ : పహల్గామ్ ఉగ్రదాడి, ఆ తర్వాత జరిగిన పరిణామాలపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. శనివారం చేపట్టబోయే తిరంగా యాత్ర గురించి ఆయన వివరాలు వెల్లడించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ” ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పెహల్గామ్‌లో పర్యాట కులపై పాకిస్థాన్ ప్రేరిత ఉగ్రవాదులు అత్యంత క్రూరంగా 26 మందిని

2లో..



## యుద్ధ సామాగ్రి విక్రయాలను అమెరికా నిలిపివేయాలి

తొలిఅడుగు, హైదరాబాద్ : యుద్ధ సామాగ్రిని అమ్మేవారు యుద్ధాన్ని కోరుకుంటారు తప్ప శాంతిని కోరుకోరని' ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. శుక్రవారం, తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శాంతిని కోరుకుంటే మొదట యుద్ధ సామాగ్రిని అమ్మడాన్ని ఆపేయాలి. మన దేశ జీడీపీలోని మూడో వంతుకు సమానమైన యుద్ధ సామాగ్రిని సౌదీ, యూఏఈ, ఖతార్ దేశాలకు ఇటీవల ట్రంప్ మూడు

2లో..

## హిందూ మహాసముద్రంలో అనూహ్య పరిణామం!




తొలిఅడుగు, న్యూఢిల్లీ : పాకిస్థాన్‌తో పాటు, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత బలగాలు నిర్వహించినట్లుగా భావిస్తున్న 'ఆపరేషన్ సిందూర్' తర్వాత హిందూ మహాసముద్రంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. చైనాకు చెందిన 'డ యాంగ్ యి హావో' అనే

2లో..

# 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతం

అధికారులు శుక్రవారం శ్రీనగర్‌లో జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో కశ్మీర్ ఐజీపీ వీకే బిర్ది కుమార్, విక్టర్ ఫోర్స్ జీఓసీ మేజర్ జనరల్ ధనంజయ జోషి, సీఆర్పీఎఫ్ ఐజీ మితేష్ జైన్ పాల్గొన్నారు. ఐజీపీ వీకే బిర్ది కుమార్ మాట్లాడుతూ, "కాశ్మీర్ లోయలో పెరిగిన ఉగ్రవాద కార్యకలాపాల నేపథ్యంలో అన్ని భద్రతా దళాలు తమ వ్యూహాలను సమీక్షించుకున్నాయి. ఈ సమీక్ష అనంతరం ఆపరేషన్లపై మరింత దృష్టి సారించాం. ఈ సమన్వయం, పెరిగిన ఏకాగ్రతతో గత 48 గంటల్లో రెండు విజయవంతమైన ఆపరేషన్లు నిర్వహించాం. షోపియాన్‌లోని కెలార్, ట్రాల్ ప్రాంతాల్లో జరిగిన ఈ ఆపరేషన్లలో మొత్తం ఆరుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. కాశ్మీర్ లోయలో ఉగ్రవాద పర్యావరణ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడానికి మేము కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు.

విక్టర్ ఫోర్స్ జీఓసీ మేజర్ జనరల్ ధనంజయ జోషి కెలార్, ట్రాల్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ల గురించి వివరిస్తూ, ఈ రెండు ఆపరేషన్ల సమయంలో భద్రతా దళాలు ఎదుర్కొన్న సవాళ్లను ప్రస్తావించారు. "మే 12న కెలార్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో ఉగ్రవాద బృందం సంచరిస్తున్నట్లు మాకు సమాచారం అందింది. మే 13 ఉదయం, కొంత కదలికను గుర్తించిన మా బృందాలు ఉగ్రవాదులను హెచ్చరించగా, వారు కాల్పులతో ప్రతిస్పందించారు. మా దళాలు వారిని మట్టుబెట్టాయి" అని ఆయన వివరించారు. "ట్రాల్ ప్రాంతంలోని ఒక గ్రామంలో రెండో ఆపరేషన్ జరిగింది. మేము గ్రామాన్ని చుట్టుముడుతుండగా, ఉగ్రవాదులు వేర్వేరు ఇళ్లలో స్థానాలు ఏర్పరచుకుని మాపై కాల్పులు జరిపారు. ఈ సమయంలో, గ్రామస్తులైన పౌరులను రక్షించడం మాకు పెద్ద సవాలుగా మారింది. ఆ తర్వాత ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చాం. హతమైన ఆరుగురు ఉగ్రవాదుల్లో షాహిద్ కుట్టే అనే వ్యక్తి ఒక జర్మన్ పర్యాటకుడిపై దాడితో సహా రెండు పెద్ద దాడుల్లో పాల్గొన్నాడు. నిధుల సమీకరణ కార్యకలాపాల్లో కూడా అతడి ప్రమేయం ఉంది" అని మేజర్

# హిందూ మహాసముద్రంలో అనూహ్య పరిణామం!

మొదటిపేజీ తరువాయి

గూఢచారి నౌక భారత జలాల సమీపంలో సంచరించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామం పాకిస్థాన్–చైనా మధ్య ఉన్న బలమైన బంధాన్ని సూచిస్తోందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

– భారత నౌకాదళంపై చైనా నిఘా?

'ఆపరేషన్ సిందూర్' జరిగిన వెంటనే చైనా నౌక భారత సముద్ర జలాలకు దగ్గరగా రావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. సముద్ర గర్భంలో భారత నౌకల కదలికలు, మన నిఘా వ్యవస్థల పనితీరు, ప్రతిస్పందన సామర్థ్యం, ముఖ్యంగా జలాంతర్గాముల కదలికలను పసిగట్టేందుకు చైనా ఈ నౌకను పంపి ఉండొచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఈ నౌకలో అత్యాధునిక హైడ్రోగ్రాఫిక్ పరికరాలు, సెన్సర్లు ఉన్నాయని, వీటి ద్వారా ఐఎన్ఎస్ విక్రాంత్‌తో సహా ఇతర భారత యుద్ధ నౌకల కదలికలను సులువుగా తెలుసుకునే అవకాశం ఉందని ఆ వర్గాలు చెబుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రం ఉత్తర భాగంలో భారత నౌకాదళం అప్రమత్తంగా ఉన్న సంగతి తెలిసిందే. ఐఎన్ఎస్ విక్రాంత్, బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధ నౌకలు, జలాంతర్గాములను భారత్ మోహరించింది.




# విద్యుత్ రంగానికి దిశానిర్దేశం

మొదటిపేజీ తరువాయి

డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉన్నందున, ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. నీటిపారుదల ప్రాజెక్టులు, మెట్రో విస్తరణ, రైల్వే ప్రాజెక్టులు, ఇతర మాస్ ట్రాన్స్‌పోర్ట్ అవసరాల కోసం విద్యుత్తు డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. అలాగే గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్ల అవసరాలకూ సరిపడే విధంగా విద్యుత్తు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి రాష్ట్రంలో ఉన్న అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని, ఇటీవల ప్రవేశపెట్టిన 'క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ'పై అధికారులు పూర్తి ఫోకస్ పెట్టాలని సూచించారు. విద్యుత్తు రంగంలో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలను పెట్టుబడులకు ఆకర్షించాలని చెప్పారు.



హైదరాబాద్ దేశంలోని గ్లోబల్ కెపాబులిటీ సెంటర్ల హబ్‌గా మారిందని, త్వరలో డేటా సెంటర్ల హబ్‌గా అభివృద్ధి చెందబోతుందని సీఎం తెలిపారు. డేటా సిటీగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. దీంతో వచ్చే విద్యుత్తు అవసరాలను ముందుగానే గుర్తించి, ప్లానింగ్ చేసుకోవాలన్నారు. అవుటర్ రింగ్ రోడ్ నుంచి రీజనల్ రింగ్ రోడ్ వరకు నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్‌షిప్‌లకు కావాల్సిన విద్యుత్తు అవసరాలపై హెచ్ఎండీఏతో విద్యుత్తు శాఖ సమన్వయం చేయాలని సూచించారు. అలాగే భవిష్యత్తులో విద్యుత్తు డిమాండ్‌కు తగిన విధంగా సబ్‌స్టేషన్ల అప్‌గ్రేడ్, విద్యుత్తు లైన్ల ఆధునీకరణ కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు.

# మన రఫేల్ దెబ్బకు ధరకు రెక్కలు

గురువారం ఉదయం ట్రేడింగ్‌లో ఈ షేరు ధర ఇంట్రాడేలో 306.40 యూరోల గరిష్ఠ స్థాయికి చేరింది. ఇది సంస్థ జీవితకాల గరిష్ఠమైన 332.20 యూరోలకు కేవలం 10 శాతం దూరంలోనే ఉండటం విశేషం. భారత వైమానిక దళం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఫలితంగానే సంస్థ షేర్ల ధరలకు రెక్కలొచ్చాయని విశ్లేషకులు భావిస్తున్నారు. డసో ఏవియేషన్ షేరు ధర వరుసగా మూడో సెషన్లోనూ సానుకూలంగా ట్రేడవుతూ, గురువారం దాదాపు 2% వృద్ధిని నమోదు చేసింది. సోమవారం ఈ షేరు 7 శాతానికి పైగా నష్టపోయినప్పటికీ, మంగళవారం నాడు 3 శాతానికి పైగా కోలుకుంది. మే 7న భారత వైమానిక దళం పాకిస్థాన్ భూభాగంలో సుమారు 200 కిలోమీటర్ల దూరంలోని ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరిట కచ్చితమైన దాడులు నిర్వహించిన తర్వాత డసో ఏవియేషన్ స్టాక్ గణనీయంగా పెరిగింది. ఈ ఆపరేషన్‌లో స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణులు, హ్యామర్ ఆయుధాలతో కూడిన రఫేల్ యుద్ధ విమానాలను ఉపయోగించారని, పాకిస్థాన్ గగనతలాన్ని ఉల్లంఘించకుండానే ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారని నివేదికలు సూచిస్తున్నాయి. ఇది రఫేల్ యుద్ధ విమానాల సత్తాకు నిదర్శనం.

భారత్ ఇంత కచ్చితత్వంతో ఎలా దాడులు చేసిందన్నది పాక్ కు ఇప్పటికీ అంతుపట్టని విషయం. పాక్ ఆక్రమిత కశ్మీర్ సహా పాకిస్థాన్‌లోని పలు ఉగ్రవాద శిబిరాలపై భారత వైమానిక దళం ఈ రఫేల్ యుద్ధ విమానాలను ప్రయోగించడం ఓ గేమ్ చేంజర్ అయింది. భారత రఫేల్ యుద్ధ విమానాలు ఎప్పుడు రంగంలోకి దిగాయో, ఎప్పుడు తిరిగి వెళ్లాయో కూడా తెలియని గందరగోళంలో పాక్ పడిపోయింది. ఆపరేషన్ సిందూర్ లో రఫేల్ యుద్ధ విమానాలు ఈ విధంగా ఆధిపత్యం చెలాయించడం ఆ విమానాల తయారీదారు డసో ఏవియేషన్ పేరు మార్మోగేలా చేసింది.

# లేడీ అఘోరీ నన్ను బలవంతం చేసింది

మొదటిపేజీ తరువాయి

తాళి కట్టిందని.. అంతేకాక తనపై అత్యాచారం ప్రయత్నం కూడా చేసిందంటూ ఓ యువతి కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సనాతన ధర్మం పేరుతో అఘోరి పరిచయం పెంచుకుంది. ఆ తర్వాత తనను ట్రాప్ చేసి.. ప్రేమించానని మాయ మాటలు చెప్పిందని బాధితురాలు ఆరోపించింది. అంతటితో ఆగక.. తనను బలవంతంగా కొండగట్టు తీసుకెళ్లి మెడలో తాళి కూడా కట్టిందని పోలీసులకు తెలిపింది. ఆపై తనపై అత్యాచారయత్నం చేసేందుకు ప్రయత్నం చేసిందని బాధితురాలు ఆరోపించింది. అంతేగాక నను బెదిరించి 3 లక్షల రూపాయలు తీసుకుందని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదులో వెల్లడించింది.

# విత్తన కంపెనీలకు వార్నింగ్ ఇచ్చిన మంత్రి సీతక్క

మొదటిపేజీ తరువాయి

క్రిమినల్ చర్యలు చేపడుతామని హెచ్చరించారు. విత్తన కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ములుగు జిల్లా కలెక్టర్ దివాకరా, పలువురు వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా పలు సీడ్ కంపెనీల తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులను సమన్వయం చేసి.. నకిలీ విత్తనాలతో నష్టపోయిన పంటలను, రైతులను వివరాలను సేకరించి అనుగుణంగా రైతులకు కంపెనీల ద్వారా నష్టపరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్కు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. నకిలీ విత్తనాలను సరఫరా చేస్తే సహించేది లేదని.. క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైల్లో వేస్తామని మంత్రి సీతక్క వార్నింగ్ ఇచ్చారు.

# ఎవరెస్ట్ పర్వతంపై భారతీయుడి మృతి

మొదటిపేజీ తరువాయి

కన్నుమూసినట్టు తెలుస్తోంది. "ఆయన మరింత కిందకు దిగేందుకు నిరాకరించాడు" అని నేపాల్‌లోని స్నోయి హొరైజన్ ట్రెక్ కంపెనీకి చెందిన బోధ్‌రాజ్ భండారి పేర్కొన్నారు. సుబ్రత్ మృతికి గల కారణాలు మాత్రం తెలియరాలేదు. మృతదేహాన్ని పర్వతం దిగువన ఉన్న బేస్ క్యాంప్‌కు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని భండారీ తెలిపారు. పోస్ట్ మార్టం తరువాతే మృతికి గల కారణాలు తెలుస్తాయని అన్నారు. ఇక ఈ సీజన్‌లో మరణాలు సంభవించడం ఇదే తొలిసారి అని కూడా అధికారులు తెలిపారు.

ఎవరెస్ట్ పర్వతం శిఖరాగ్రానికి దిగువన 8 వేల మీటర్ల ఎత్తులో ఉన్న పర్వత ప్రాంతాన్ని హిల్లరీ స్టెప్ అని పిలుస్తారు. ఇంత ఎత్తున గాల్లో ఆక్సీజన్ చాలా స్వల్పంగా ఉంటుంది. దీంతో.. ఈ ప్రాంతాన్ని డెత్ జోన్‌గా పిలుస్తారు. ఒకప్పుడు ఈ ప్రాంతాన్ని దాటి శిఖరాగ్రానికి చేరుకోవడం కష్టంగా ఉండేదని అక్కడి వారు చెబుతుంటారు. 2015 నాటి భూకంపం తరువాత హిల్లరీ స్టెప్ స్వరూపం కొద్దిగా మారడంతో పర్వతారోహణ కాస్తంత సులభతరం అయ్యిందట. ఇక మరో ఘటనలో ఫిలిప్పీన్స్‌కు చెందిన ఫిలిప్ శాంటియాగో కూడా పర్వతారోహణలో ఉండగా బుధవారం కన్నుమూశారని అక్కడి పర్యాటక శాఖ అధికారి ఒకరు తెలిపారు. పర్వతంపై నాలుగో క్యాంప్ వద్దకు చేరుకునే సరికే అతడు బాగా అలిసిపోయాడు. అక్కడ విశ్రాంతి తీసుకునే క్రమంలోనే కన్నుమూశాడు. తాజా పర్వతారోహణ సీజన్ మే నెలలో ముగియనుంది. ఈ సీజన్‌లో మొత్తం 459 మందికి ఎవరెస్ట్ ఎక్కేందుకు నేపాల్ ప్రభుత్వం అనుమతించింది. ఈ వారంలో సుమారు 100 మంది పర్వతారోహకులు తమ గైడ్‌ల సాయంతో పర్వతారోహణను విజయవంతంగా ముగించారు. ఇక గత వందేళ్లలో 345 మంది పర్వతారోహకులు ఎవరెస్ట్ పర్వతంపై కఠిన వాతావరణ పరిస్థితులు తట్టుకోలేక కన్నుమూశారు.

# పిల్లలమర్రిలో అందాల భామల పర్యటన

మొదటిపేజీ తరువాయి

16వ శతాబ్దం నాటి రాజరాజేశ్వర సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ విశిష్టతను మిస్ వరల్డ్ పోటీదారులకు చరిత్రకారుడు శివ నాగిరెడ్డి వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో సేకరించిన పలు విగ్రహాల విశిష్టత గురించి తెలిపారు. అలాగే జిల్లా మ్యూజియాన్ని మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించారు. బతుకమ్మలతో వారికి ఘన స్వాగతం పలికారు. స్థానిక మహిళలతో కలిసి పోటీదారులు బతుకమ్మ ఆడారు. పిల్లలమర్రి మహావృక్షం చరిత్ర, విశిష్టతను అటవీశాఖ అధికారి మిస్ వరల్డ్ పోటీదారులకు వివరించారు. డీహైడ్రేషన్‌తో కాస్తా అస్వస్థతకు మిస్ వరల్డ్ చైనా కంటెస్టెంట్ గురయ్యారు.

## తిరంగా యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

మొదటిపేజీ తరువాయి

కాల్చి చంపేశారు. మృతుల్లో 25 మంది భారతీయులు, మరొకరు నేపాల్ నుంచి వచ్చిన టూరిస్ట్ ఉన్నారు. ఈ ఉగ్రదాడి మానవత్వానికి సవాలుగా నిలిచింది. పిల్లల ముందు తండ్రిని, భార్యల ముందు భర్తలను అత్యంత క్రూరంగా హత్య చేసిన ఘటన ప్రపంచంలో తొలిసారి జరిగింది. పెహల్గామ్ ఘటనను యావత్ దేశంతో పాటు అంతర్జాతీయ సమాజం తీవ్రంగా ఖండించింది. ప్రధాని నరేంద్ర మోదీ సంఘటన జరిగిన రోజే విదేశీ పర్యటనను అర్ధంతరంగా ముగించుకొని తిరిగి ఇండియాకు వచ్చేశారు. ఉగ్రదాడి ఘటన జరిగిన వెంటనే హోంమంత్రి అమిత్ షా స్వయంగా సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. మానవ సమాజానికి సవాలుగా నిలిచిన, సెక్యులరిజానికి భంగం కలిగించి, దేశ సమగ్రతకు సవాలుగా మారిన ఈ ఘటనకు కారణమైన వారిని వదిలిపెట్టేది లేదని, ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ హెచ్చరించారు.

## విక్రయాలను అమెరికా నిలిపివేయాలి



రోజుల్లోనే అమ్మారు. అలాంటి వారు యుద్ధాన్ని ఆపగలరా? భారత్, పాక్ యుద్ధం సీజ్ ఫైర్‌కు ముందు తాము జోక్యం చేసుకోబోమని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అన్నారు. ఆ తర్వాత తామే యుద్ధాన్ని ఆపామని ట్రంప్ అబద్ధాలు చెప్పారు. ట్రంప్ పరువు పోతుందని ప్రధాని మోదీ ఈ విషయంలో నిశ్శబ్దంగా ఉన్నారు. ఈ నెల 24న సికింద్రాబాద్ జింఖనా గ్రౌండ్స్‌లో శాంతిసభ నిర్వహిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా 200 దేశాల నుంచి ప్రజలు వస్తున్నారు' అని కేఏ పాల్ ప్రకటించారు.

## ఫుట్‌బాల్ సమ్మర్ క్యాంపులో చేరండి

– క్రీడలు శరీర దృఢత్వానికి ఉపయోగపడతాయి



తొలిఅడుగు, గజ్వేల్, మే 17 : ఫుట్బాల్ సమ్మర్ క్యాంపులో చేరాలని కోచ్ నర్సింహులు ఒక ప్రకటనలో తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో ప్రభుత్వం నిర్వహిస్తున్న గజ్వేల్ రూరల్ ఫుట్బాల్ క్యాంపును ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవలిలో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని నెలరోజుల పాటు క్యాంపు ఉంటుందని గజ్వేల్ పట్టణంతోపాటు ఆర్ అండ్ ఆర్ కాలనీ విద్యార్థినీ విద్యార్థులు క్యాంపును వినియోగించుకోవాలని, క్రీడలు శరీర దృఢత్వానికి ఉపయోగపడటంతో పాటు, మానసిక వికాసానికి ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల సర్టిఫికెట్లు విద్యా ఉపాధికి రిజర్వేషన్ సౌకర్యాలు ఉపయోగపడతాయని అన్నారు నెలరోజులపాటు క్యాంపులో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఫుట్బాల్ క్లబ్ సభ్యులు చక్రపాణి, ఎల్లయ్యలు క్రీడాకారులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటిద్దాం దోమలను నివారిద్దాం..
## శ్రీగిరి పల్లి వైద్యాధికారి డాక్టర్ బల్బీర్ సింగ్...

తొలిఅడుగు, గజ్వేల్, మే 17 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్రీరిగిరిపల్లి పరిధిలోని బస్తీ దావఖాన కోటమైసమ్మ బస్తీ దవఖాన వద్ద జాతీయ "డెంగ్యూ దినోత్సవం" సందర్భంగా ర్యాలీ తీయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్రీరిగిరిపల్లి వైద్యాధికారి డాక్టర్ బల్బీర్ సింగ్ గారు మాట్లాడుతూ మన ఇంటి పరిసరాలను, మురికి నీరు గుంటలు లేకుండా,పరిశుభ్రత ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, సూచించినారు .



## ఈనెల 20న జరగవలసిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9 కి మార్పు.

తొలిఅడుగు, మణుగూరు, మే16 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలొ ఈనెల 20న జరగవలసిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జులై 9 కి మార్పు చేయడం జరిగిందని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు ఆర్.మధుసూదన్ రెడ్డి,జి.వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాస్ ,పి.భద్రం, నాగెల్లి. వెంకట్ ,వరదల. సమ్మయ్య తెలిపారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియా, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు ఈనెల 20న జరగవలసిన సార్వత్రిక సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తూ జులై 9 కి జాతీయ కార్మిక సంఘాలు మార్పు చేయడం


అఖిలపక్ష కార్మిక సంఘాలు.

జరిగిందని ఈ మార్పును కార్మిక వర్గం అర్థం చేసుకొని జులై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని కోరారు.


## దిశ కమిటీ (జిల్లా అభివృద్ధి సమన్వయం మరియు పర్యవేక్షణ కమిటీ) సభ్యులుగా నత్తి శివకుమార్..




తొలిఅడుగు, గజ్వేల్, మే 16 : జిల్లా స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పర్యవేక్షణ, సమన్వయం లక్ష్యంగా రూపొందించిన దిశ కమిటీ (జిల్లా అభివృద్ధి సమన్వయం మరియు పర్యవేక్షణ కమిటీ) సభ్యులుగా గజ్వేల్ మున్సిపాలిటీ ముట్రాజుపల్లికి చెందిన భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు నత్తి శివకుమార్ గారు నియమితులైనారు. ఈ కమిటీలో సభ్యులుగా నియామకం, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం, మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగస్వామిగా అవకాశం లభించినందుకు ఆనందంగా ఉంది. సామాజిక సేవ భావనతో నా ప్రయాణం ప్రారంభమై, రాజకీయ కార్యకర్తగా గ్రామీణ ప్రజల గొంతుకను అధికార యంత్రాంగానికి వినిపించే పర్యవేక్షణలో భాగమైన ఈ కమిటీకి ఎంపిక కావడం గర్వంగా ఉంది అని తెలిపారు. ఎంపీ రఘునందన్ రావు నేతృత్వంలోని బృందంలో పనిచేయడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. నన్ను ఈ స్థానానికి ఎంపిక చేసి నన్ను విశ్వసించిన పెద్దలు గౌరవ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావ్ గారికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. ప్రజల సమస్యలపై స్పందించి, అధికారులతో సమన్వయం చేసి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను తీసుకుంటానని అన్నారు.

## పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

– నియోజకవర్గ అభివృద్ధికై కృషి చేస్తా ఎమ్మెల్యే పాయం



తొలిఅడుగు, మణుగూరు, మే 16 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మణుగూరు గాంధీ బొమ్మ సెంటర్, ఆదర్శనగర్ లో 27 లక్షల అంచనా ఖర్చుతో నూతనంగా నిర్మించనున్న పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఆయన మాట్లాడుతూ ఈ రోజున మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో 27 లక్షల ఖర్చుతో నూతనంగా నిర్మించనున్న పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమని కొన్ని రోజుల క్రితమే మున్సిపల్ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమానికి 20 కోట్ల ఖర్చుతో శంకుస్థాపన చేసుకున్నామని, మణుగూరు గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంగణంలో ఉన్న నేరెళ్ల చెరువు నుండి ముత్యాలమ్మ తల్లి గుడి వరకు సీసీ రోడ్డు ఈ రోజున శంకుస్థాపన చేసుకున్నామని ఇకపై వ్యవసాయం చేసుకునే రైతులకు, మరియు ముత్యాలమ్మ తల్లి గుడికి వెళ్లే భక్తుల రాకపోకలకు ఆటంకం కలగదని తెలియజేశారు, వర్షాకాలం దృశ్య గతంలో నేరెళ్ల చెరువు నుండి గాంధీనగర్ వరకు వాగు పూడికను తీపిచ్చామని, నేరెళ్ల చెరువు పూడిక మళ్ళీ తీపించి చెరువు సామర్థ్యం పెరిగే విధంగా చర్యలు తీసుకుని రెండు పంటలు పండే విధంగా నీటి సామర్థ్యం పెంచుతామని తెలియజేశారు, మున్సిపాలిటీ పరిధిలో నీటి కొరత ఉన్నందున భగత్ సింగ్ నగర్ లో మూడు కోట్ల ఖర్చుతో శివలింగాపురంలో మూడు కోట్ల ఖర్చుతో నూతనంగా వాటర్ ట్యాంకులు నిర్మించుకుంటున్నామని ఇకపై మున్సిపాలిటీ పరిధిలో నీటి కొలత ఉండదని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ టి, ప్రసాద్,%రాజు% సత్య, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మణుగూరు మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్, మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలి



తొలిఅడుగు, గజ్వేల్, మే 16 : గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ ఆవరణ, సంగాపూర్ రోడ్డు, ఇందిరాపార్క్ చౌరస్తా, తూప్రాన్ రోడ్, హొటల్స్ పాన్ షాప్స్ మరియు శివారు ప్రాంతంలో నార్కోటిక్ డాగ్స్ తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది.గంజాయి ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు పిల్లలను ఒక కంటితో కనిపెడుతూ ఉండాలి. గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం పట్టణ శివారు ప్రాంతంలో మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా గజ్వేల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.పోలీస్ సిబ్బంది డాగ్ స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్‌తో ముకేష్ అంబానీ భేటీ



తొలిఅడుగు, రిలయన్స్ ఇండిస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. ట్రంప్ కోసం ఎమిర్ ఆఫ్ ఖతార్ దోహాలో ప్రభుత్వ విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు ముకేష్ అంబానీ హాజరయ్యారు. ట్రంప్ ఎన్నికైన తర్వాత ఇది రెండో సారి భేటీ. ఈ ఏడాది జనవరిలోనూ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సమయంలో 100 మందికి ఇచ్చిన ప్రత్యేక విందులో నీతా అంబానీ, ముకేశ్ అంబానీ పాల్గొన్నారు. రష్యా నుంచి ముడిచమురును రిలయన్స్ దిగుమతి చేసుకొని, పెట్రోలు వంటి ఇంధనాలు తయారుచేసి వాటిని అమెరికాకు విక్రయిస్తోంది. గూగుల్, మెటా వంటి అమెరికా దిగ్గజాలకు రిలయన్స్ జియోలో వాటాలున్నాయి. ఖతార్‌తోనూ రిలయన్స్‌కు వ్యాపార సంబంధాలున్నాయి. ఈ క్రమంలో ట్రంప్‌తో ముకేష్ అంబానీ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది.

# సంపాదకీయం

వర్శిటీలనూ వదలని ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాలనాపరమైన అంశాలపై దృష్టి పెట్టడం కన్నా తన మాట వినని వారిని ఎలా లొంగదీసుకోవాలనే దానిపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నట్టు కనిపిస్తోంది. ట్రేడ్ వార్ పేరుతో కెనడా, చైనా వంటి దేశాలను లొంగదీసుకోవడానికి ప్రయత్నించిన ట్రంప్ చివరికి తన మాట వినని విద్యాసంస్థలను కూడా వదలి పెట్టడంలేదు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన యూనివర్శిటీల్లో ఒకటైన హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై ఆయన ప్రకటించిన యుద్ధమే దీనికి ఉదాహరణ. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగే నియామక పద్ధతుల ప్రవేశ విధానల్లో మార్పులు చేయాలని, ఫేస్‌మాస్క్‌లను నిషేధించాలని ట్రంప్ సర్కార్ గతంలో నిబంధనలు జారీ చేసింది. దీనిపై స్పందించిన హార్వర్డ్ వర్శిటీ ప్రెసిడెంట్ అలాన్ గార్బర్ ఆ డిమాండ్లను వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. ఏ ప్రభుత్వమైనా విశ్వవిద్యాలయాల్లో ఏమి బోధించాలి, ఎవరిని చేర్చుకోవాలి, నియమించుకోవాలి లేదా ఏరంగాలను ఎంచుకోవాలో నిర్దేశించకూడదని స్పష్టం చేశారు. హార్వర్డ్ ధిక్కారాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రంప్ సర్కార్ విశ్వవిద్యాలయానికి అందించే 2.2 బిలియన్ డాలర్ల గ్రాంట్లను గత వారం స్తంభింపజేసింది. అంతేకాకుండా వర్శిటీకి సంబంధించిన 60 మిలియన్ డాలర్ల ఫెడరల్ కాంట్రాక్ట్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా వైద్య పరిశోధనల కోసం వర్శిటీకి ఇచ్చే ఫెడరల్ గ్రాంట్లు, కాంట్రాక్టులను మరో బిలియన్ డాలర్ల మేర తగ్గించాలని కూడా ట్రంప్ యంత్రాంగం యోచిస్తున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీనితో హార్వర్డ్ వర్శిటీ అనూహ్యంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.నిధులను నిలిపివేయడం ద్వారా సంస్థ విద్యాపరమైన నిర్ణయాలపై నియంత్రణ సాధించడానికి ట్రంప్ సర్కార్ యత్నిస్తోందని మసాచుసెట్స్‌లోని ఫెడరల్ కోర్టులో దావా వేసింది. అంతేకాకుండా ఇతర విశ్వవిద్యాలయాలను కూడా లక్ష్యంగా చేసుకొంటోందని కేసులో ప్రస్తావించింది. వాస్తవానికి ట్రంప్ సర్కార్ దేశంలోని పలు విశ్వవిద్యాలయాలపైనా ఏదో ఒక కారణంపై చర్యలు తీసుకుంటూనే ఉంది. పౌర హక్కులను ఉల్లంఘించారన్న కారణంపై ఇప్పటికే కొలంబియా, పెన్సిల్వేనియా సహా కార్నెల్, నార్త్ వెస్ట్రన్ విశ్వవిద్యాలయాలకు అందించే నిధులను నిలిపివేసింది.

నిబంధనలను అమలు చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామంటూ మరో 60 విశ్వవిద్యాలయాలకు గత నెల విద్యా శాఖ లేఖలు రాసింది కూడా. తాజాగా జాతి వివక్ష ఘటనలు జరుగుతున్నాయన్న కారణంపై హార్వర్డ్‌కు ఇచ్చే గ్రాంట్లులో మరో 450 మిలియన్ డాలర్లు కోత విధిస్తున్నట్లు కూడా ట్రంప్ సర్కార్ ప్రకటించింది. ఇంతకీ హార్వర్డ్ వర్శిటీపై ట్రంప్‌కు ఎందుకింత ఆగ్రహం? 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి నేపథ్యం ఇందుకు కారణమని చెప్పాలి. ఈ దాడి తర్వాత ఇజ్రాయెల్ పాలస్తీనాపై దాడులు తీవ్రం చేయడం గాజా ప్రాంతంలో వందలాది మంది పాలస్తీనియన్ల మృతి చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికాలోని పలు విశ్వవిద్యాలయాల్లో ఇజ్రాయెల్ వ్యతిరేక ఆందోళనలు చెలరేగాయి. హార్వర్డ విశ్వవిద్యాలయంలోని సంస్థ ప్రధాన పోషకుడు జాన్ హార్వర్డ్ విగ్రహంపై కొందరు పాలస్తీనా అనుకూల విద్యార్థులు పాలస్తీనా జెండా ఎగరేశారు. వాస్తవానికి ఆ విగ్రహంపై అమెరికా జెండా ఉంటుంది.లేదంటే విదేశీ ప్రముఖులు వచ్చినప్పుడు వారి దేశ జెండాలను ఉంచుతారు. ఇదంతా జో బైడెన్ హయాంలో జరిగినప్పటికీ అ తర్వాత అధికార పగ్గాలు చేపట్టిన ట్రంప్ మాత్రం ఈ ఘటనలను మర్చిపోలేదు. స్వతంత్ర వ్యవస్థలుగా వ్యవహరిస్తున్న యూనివర్శిటీలను కట్టడిచేయాలని తీర్మానించుకొన్నారు. అమెరికాలోని విశ్వ విద్యాలయాల్లో నియామకాలకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేయాలంటూ ట్రంప్ సర్కార్ పట్టుబడుతోంది. అయితే ఇందులో యూనివర్శిటీలు మాత్రం ససేమిరా అంటున్నాయి. న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాయి. హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై ట్రంప్ సర్కార్ ప్రకటించిన యుద్ధం ప్రపంచ ప్రఖ్యాత వర్శిటీల్లో ఒకటైన దానిలో చదువుతున్న వేలాది మంది విద్యార్థులు, వందలాది మంది అధ్యాపకులపై ప్రభావం చూపించనుంది.

1636 లో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయంలో సుమారు 6,800 మంది అండర్ గ్రాడ్యుయేట్లు, 14 వేల మంది పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులు అంటే దాదాపు 20 వేల మంది ప్రపంచం నలుమూలల నుంచి వచ్చి విద్యనభ్యసిస్తుంటారు. ఇన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ విద్యా సంస్థకు ఘనమైన చరిత్ర ఉంది. వర్శిటీ పూర్వ విద్యార్థుల్లో 8 మంది అమెరికా అధ్యక్షులు, 30 మందికిపైగా విదేశీ దేశాధినేతలు, నోబెల్ లాంటి అంతర్జాతీయ అవార్డులు అందుకున్న పలువురు ఉన్నారు. అంతేకాకుండా వివిధ రంగాల్లో నిష్ణాతులైన అనేక మంది ఈ వర్శిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రసంగాలు చేశారు. ఈ విధంగా అన్ని దేశాలకు చెందినవారికి ఈ వర్శిటీతో అనుబంధం ఉంది. ఇన్ని వందల సంవత్సరాలు ఓ వెలుగు వెలిగిన విశ్వవిద్యాలయం ఇప్పటి ట్రంప్ సర్కార్ నిర్ణయంలో వివాదాల్లో చిక్కుకోవడం విచారకరం. ఇది విద్యా రంగానికి చెందిన నిపుణులందరికీ బాధాకరమే. విద్యా సంస్థలకు రాజకీయాల మురికి అంటడం ఎంతమాత్రం మంచిదికాదు. న్యాయస్థానాల జోక్యంతోనైనా ట్రంప్ కళ్లు తెరుస్తారేమో చూడాలి.

# కొప్పుల ఈశ్వర్ వ్యాఖ్యలు అర్థరహితం : విప్ అడ్లూరి లక్ష్మణ్

తొలిఅడుగు, ధర్మపురి, మే 16 : ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ధర్మపురిలోని వారి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రోజున మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, మీడియా సమావేశ ముఖ్యాంశాలు, 2009 నుండి 2014 వరకు మరల 2018 లో కలెక్టర్ శరత్ పుణ్యమా అని అధికారంలోకి వచ్చిన కొప్పుల ఈశ్వర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన,కాంగ్రెస్ పార్టీ పైన చేసిన నిన్నటి రోజున మీడియా సమావేశంలో చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నం, కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని అగౌర్వపరిచిందని, మల్లికార్జున ఖర్గే గారు పేరుకే అధ్యక్షులని వారికి అధికారం లేదని కాంగ్రెస్ పార్టీ పైన కొప్పుల ఈశ్వర్ అక్కసు వెళ్ళబోస్తు మాట్లాడటం జరిగింది. తుమ్మడిహెట్టి నుండి చేవెళ్ల వరకు వెళ్ళే బారి నీటిపారుదల ప్రాజెక్టుకు అంబేద్కర్ గారి పేరు పెడితే అట్టి పేరును తొలగించి మేడిగడ్డకు ప్రాజెక్టును తీసుకెళ్లింది మీరు కాదా, కమిషన్ల కోసం అన్నారం,సుంధ్దిల్ల వద్ద లిఫ్టులు ఏర్పాటు చేసి సిరిసిల్ల,సిద్ధిపేట,గజ్వేల్ కు నీళ్ళు తరలించింది మీరు కాదా, బట్టి విక్రమార్క గారు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు సంతలో పశువుల మాదిరి మా పార్టీ ఎమ్మెల్యేలను కొన్నది మీరు కాదా. మీడియా సాక్షిగా అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ నిన్ను చెయ్యి పట్టుకొని పక్కకు నెట్టివేసిన నువ్వు కనీసం దాని మీద స్పందించలేదు,నేను నీ స్థానంలో ఉండి ఉంటే వెంటనే నా పదవికి రాజీనామా చేసే వాడిని, అలాంటి నీకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పైన ,కాంగ్రెస్ పార్టీ పైన మాట్లాడటానికి సిగ్గు ఉండాలి .లంగ, దొంగ అని నోటికి ఏది పడితే అది,ఎంత పడితే అంత ఇష్టానుసారం మాట్లాడుతున్నావు, ఇదేనా నీ కేసీఆర్ నీకు నేర్పించిన మర్యాద, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మొత్తం మనుగడలో ఉండదని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.మంత్రి హోదాలో సీతక్క గారిని,భట్టివిక్రమార్క గారిని,దామోదర రాజనర్సింహ గారికి,స్పీకర్ గా ప్రసాద్ గారిని,విప్ గా నన్ను ఈ హోదాలో ఉంచింది కాంగ్రెస్ పార్టీ, ప్రజాస్వామ్య పద్ధతిలో సీఎం గారు రాష్ట్రాన్ని నడిపిస్తుంటే మీరు ఇలాంటి అభాండాలు వేయడం జరుగుతుందీ.స్పీకర్ గా ఒక దళితుడు ఉన్నాడన్న అహంకారంతో కేసీఆర్ గారు అసెంబ్లీకి రావడం లేదు, 2014 నుండి వర్గాన్ని చిన్నచూపు చూశారు కాబట్టే ప్రజలు మీకు బుద్ధి చెప్పారు.కొప్పుల ఈశ్వర్ ఎస్సీ అగ్రికల్చరల్ కాలేజీని స్తంభంపెల్లికి తీసుకువచ్చినట్టు ఒక జీవో కాపీని చూపిస్తే నేను దేనికి అంటే దానికి సిద్ధం, మేడారం నుండి నీటిని దోచుకెళ్లిన,అదనపు టీఎంసీ పేరుతో వెల్గటూర్ వద్ద విలువ గల భూములను తక్కువ ధరకు లాక్కొన్న కనీసం ఈశ్వర్ మాట్లాడరు,మంత్రి హోదాలో ఉండి ధర్మపురిలో సివరేజ్ ప్లాంట్ ఏర్పాటు చెయ్యలేదు,డిగ్రీ కళాశాల తేలేకపోయారు,రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయలేదు, లక్ష్మణ్ కుమార్ నాకు అసలు పోటె కాదని అహంకారపు మాటలు మాట్లాడిన కొప్పుల




ఈశ్వర్ వచ్చే పుష్కరాల సమయానికి ధర్మపురి ఏ విధంగా అభివృద్ధి చేసి చూపిస్తామో చూడండి, అంబేద్కర్ జయంతి సందర్భంగా కనీసం కేసీఆర్ వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలదండ అయిన వేసాడ, దండ వేసే సమయం కూడా వారి దగ్గర లేదా, పార్టీ అధ్యక్షుడుగా నా పేరును డిల్లీ వరకు పంపించడం జరిగిందనీ,కనీసం కొప్పుల ఈశ్వర్ పేరును పార్టీ అధ్యక్షుడిగా పరిశీలన చేస్తామని వాళ్ళ నాయకులతో ప్రకటన ఇప్పించమనండి చూద్దాం, అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలం లోపే నైట్ కాలేజ్ తెరిపించడం,చెగ్యం ముంపు బాధితులకు 18 కోట్ల పరిహారం అందించడం, సీవరేజ్ ప్లాంట్ ఏర్పాటుకు 17 కోట్ల రూపాయలు మంజూరు సీఎం గారిని కలవడం,వివిధ గ్రాంట్ల కింద నిధులు మంజూరు చేసి సీసీ రోడ్లు ఏర్పాటు చేయడం,ఎక్కడ అవసరం ఉంటే అక్కడ బోర్స్ వేయించడం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది, రోల్లవాగు నిర్మాణం కూడా ఆ నిర్మాణ ఏజెన్సీకి వీళ్లకు మధ్య కమిషన్ కుదరక సంవత్సర కాలం పాటు పనులు ఆపి వేయడం జరిగింది,మంత్రి హోదాలో ఉండి కొప్పుల ఈశ్వర్ రోళ్ల వాగుకు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురాలేక పోయారు. ఇకనైనా కొప్పుల ఈశ్వర్ కాంగ్రెస్ పార్టీ పైనా మా ముఖ్యమంత్రి గారిపైన అస్యత్య ప్రచారాలు చేయడం మానుకోవాలి అన్నారు.



# ఐటీసీ కంపెనీకి ఓ శ్రామికుడి ప్రాణం విలువ.. డబ్బు మాత్రమేనా...?

- తెలంగాణ, సారపాక ఐ టి సి పి ఎస్ పి డి కర్మాగారంలో గృహ నిర్మాణాల కాంట్రాక్టు తీసుకున్న అమర్ రాజా కంపెనీ...
- పేరుకే పెద్ద కంపెనీలు, పెద్ద కాంట్రాక్టర్లు.. శ్రామికుల సేఫ్టీ కోసం కనీస బాధ్యతలు సైతం తీసుకోకుండా పనులు ఎలా చేపిస్తున్నారు.. అలాంటి వారిని ఐటిసి యాజమాన్యం ఎలా సపోర్ట్ చేస్తుంది..
- టెండర్లేమి పెద్దపెద్ద కాంట్రాక్టర్ల పేరు మీద పనులేమో ఆంధ్ర రాష్ట్రానికి చెందిన సబ్ కాంట్రాక్టర్లతో నడిపిస్తున్న వైనం... నోరు మెదపకుండా ముక్కున వీలు వేసుకొని చూస్తున్న తెలంగాణ రాష్ట్ర లీడర్లు...
- ఐ టి సి పి ఎస్ పి డి కర్మగారంలోని కాంపౌండ్ లో ఎటువంటి దుర్ఘటన జరిగినా.. వెంటనే క్షతగాత్రులను బయటికి పంపించి ఐటిసి కి అణకువగా ఉండే కొన్ని ప్రైవేటు హాస్పిటళ్ళ ద్వారా న్యాచురల్ డెత్ గా చూపించే ప్రయత్నం చేస్తున్నారు..
- ఐటీసీ కాంపౌండ్ లో జరిగిన దుర్ఘటనలలో మృత్యువాత చెందిన కార్మికుల కుటుంబాలకు కంటి తుడుపు చర్యగా లక్ష, రెండు లక్షల మాత్రమే చెల్లించి, చేతులు దులుపుకుంటున్న ఐటీసీ యాజమాన్యం తీరుపై మండిపడుతున్న స్థానికులు...

తొలిఅడుగు, భద్రాద్రి కొత్తగూడెం, మే 16 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఈ ఐ టి సి పి ఎస్ పి డి సంస్థ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధిగాంచింది.. కానీ అందులో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు మాత్రం కన్నీరే మిగిలిస్తుంది.. అందుకు ఉదాహరణ గా నిన్న జరిగిన దుర్ఘటనను చెప్పుకోవచ్చు అని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఐటీసీ కాంపౌండ్ లో నూతన గృహ నిర్మాణాలకు కాంట్రాక్టు టెండర్లు ఆహ్వానించగా.. అమరరాజా కంపెనీ ఆ టెండర్ను కైవసం చేసుకుని, ఆంధ్రాలోని కొందరు సబ్ కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి గృహ నిర్మాణాలు చేపట్టింది.. అందులో భాగంగానే ఓ కార్మికుడు బిల్లింగ్ పైనుంచి పడి తన ప్రాణాలను కోల్పోతే.., హుటాహుటిన ఐటీసీ యాజమాన్యం అంబులెన్స్ ను పిలిపించి భద్రాచలంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి పంపించి ఫిట్స్ వచ్చిందని హార్ట్ స్టాక్ వచ్చిందని అతని చావును నేచురల్ డెత్ గా చూపించే ప్రయత్నం చేశారు అంటూ పలువురు ఆరోపిస్తున్నారు... ఐటీసీ కంపెనీలో ఎన్ని ప్రమాదాలు జరిగినా.. కంపెనీ యాజమాన్యం మధ్యవర్తుల అడ్డంపెట్టి.., విషయాన్ని బయటికి రాకుండా జాగ్రత్తపడి,.. బాధిత శ్రామికుల కుటుంబాలకుసరైన న్యాయం జరగకుండా వ్యవహరిస్తుందని







ఆరోపణలు మెండుగానే ఉన్నాయి... ఇలాంటి విషయాలను కొన్నింటిని సేకరించి.. కొందరు స్థానికులు హ్యూమన్ రైట్స్ కోర్టును ఆశ్రయించినట్లు సమాచారం...

## ఎమ్మెల్యే పాయం ని కలిసిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము



తొలిఅడుగు, మే 16 : తెలంగాణ ప్రభుత్వం స్వయం ఉపాధికై ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "రాజీవ్ యువ వికాసం పథకం" లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకై కృషి చేసిన నిరుద్యోగ యువతను, పార్టీ యువతను గుర్తించి, వారికి సైతం ఉపాధి అవకాశాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని పినపాక నియోజకవర్గ "ప్రజా సేవకులుగా కీర్తిఘనిస్తున్న మనందరి ప్రియతమ నాయకులు పాయం వెంకటేశ్వర్లు"కు సగౌరవంగా వినతిపత్రం అందజేశారు. పినపాక నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీ "దునుకు రాము"..

## సామాజికవేత్త డా. కొమ్ము వెంకన్న బాబు కుటుంబాన్ని పరామర్శించిన..

- మాజీ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ చైర్‌పర్సన్, కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి..
- ఇలాంటి దుర్ఘటనలు తీవ్ర ఆవేదన కలిగించేవే సమాజంగా మేలుకోవాలి..



తొలి అడుగు, షాద్ నగర్, మే 16 : ఇటీవల డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు కుమారుడు డాక్టర్ మహర్షి ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటన నేపథ్యంలో, మాజీ జడ్పిటిసి, తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ చైర్‌పర్సన్ అయిన శ్రీమతి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి వారి కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఇలాంటి దుఃఖదాయక ఘటనలు మనసును కలచివేస్తాయి. మనం కలసి సమాజంలో ఆత్మహత్యలపై అవగాహన పెంచాలి. క్షణికావేశంలో తీవ్ర నిర్ణయాలు తీసుకోవడం సరికాదు. ప్రతి ఒక్కరూ ధైర్యంగా పరిస్థితులను ఎదుర్కొనేలా మనం తోడ్పడాలి" అని సూచించారు.. డా. వెంకన్న బాబు కుటుంబ సభ్యులను, కీర్తిశేషులు డాక్టర్ మహర్షి సతీమణి డాక్టర్ రజిత ను ఓదార్చిన తాండ్ర విశాల , వారికి అవసరమైన మానసిక బలాన్ని అందించేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి బాధను పంచుకున్నారు.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర శ్రావణ్ రెడ్డి కూడా డా. వెంకన్న బాబు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజం చైతన్యవంతంగా స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు...

# దోమలు పుట్టకుండా చూద్దాం.... దోమలు కుట్టకుండా చూద్దాం

- ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు దోమలు
- దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, చికెన్ గున్యా మెదడువాపు వ్యాదులు సంభవిస్తాయి
- జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ
- ర్యాలీని ప్రారంభించిన డిప్యూటి డిఎమ్అండ్ హెచ్ ఓ డాక్టర్ వి విజయలక్ష్మి




తొలి అడుగు, షాద్ నగర్, మే 16 : ఈరోజు జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఫరూక్ నగర్ గాంధీ బొమ్మ చౌరస్త వరకు నిర్వహించిన ర్యాలీకి షాద్ నగర్ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి జండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. ఈ ర్యాలీ లో హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు డెంగు దినోత్సవం నివారణ స్లోగన్స్ చెపుతూ ర్యాలీ ని ఫరూక్ నగర్ గాంధీ బొమ్మ చౌరస్త వరకు ర్యాలీని నిర్వహించడం జరిగింది.

నినాదాలు :
దోమలు పుట్టకుండా చూద్దాం – దోమలు కుట్టకుండా చూద్దాం
ప్రతి శుక్రవారం –డ్రై డే గా పాటిద్దాం
అరికడదాం హరికడదాం.....దోమల వ్యాప్తి ని అరికడదాం

ర్యాలీ అనంతరం డాక్టర్ వి. విజయలక్ష్మి మాట్లాడుతూ దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని, దోమల ద్వారా డెంగ్యూ మలేరియా ఫైలేరియా చికెన్ గునియా మెదడువాపు వ్యాధులు వస్తాయని తెలియజేశారు. మన ఇల్లు మరియు పరిసరా ప్రాంతాలలో నిల్వ ఉన్న నీటిలో అనా పిలస్ దోమ, క్యూలెక్స్ దోమ, ఏడిస్ దోమ మరియు అజ్మీరస్ దోమలు పెరుగుతాయి అని తెలియజేశారు. డెంగు వ్యాధి ఏజ్ ఈజిప్ట్ దోమ కుట్టడం వల్ల వస్తుందని తెలియజేశారు. డెంగ్యూ వ్యాధి చికెన్ గన్యా కంటే శరీరంలో నీ ఎక్కువ శక్తిని హరింప చేస్తుందని చెప్పారు. డెంగు వ్యాధి సరైన సమయంలో చికిత్స చేయించుకోనట్లయితే మనిషి చనిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. డెంగు వ్యాధి వచ్చిన 50 మందిలో ఒకరు చనిపోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. డెంగ్యూ దోమలు నీటిముందు నిల్వ ఉండే నీళ్లలో పెరుగుతాయని, ఈ దోమలు పగటిపూట కుడుతాయని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. తదుపరి హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి వచ్చిన వారిలో తీవ్రమైన జ్వరము , శరీరం పైన ఎర్రని దద్దులు, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పి మరియు జలుబు పంటి లక్షణాలు కనిపిస్తాయని హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు తెలియజేశారు. డెంగ్యూ లక్షణాలు ఉన్నవారు దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని లేదా ప్రభుత్వ ఆసుపత్రికి గాని వెళ్లి డెంగు యొక్క పరీక్షలు చేయించుకుని, చికిత్స చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారులు డాక్టర్ కార్తీక్, డాక్టర్ జగదీష్ , డాక్టర్ సంధ్య, డాక్టర్ బిందు, డాక్టర్ ఉష, హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్లు అమృత, శ్రీరామ, ఏఎన్ఎంలు మరియు ఆశలు పాల్గొన్నారు.

## జమ్మికుంట బస్టాండ్ లో తీవ్ర ట్రాఫిక్ అంతరాయం




తొలి అడుగు, హుజురాబాద్ మే 16 : బస్టాండా లేక అన్నదానాలు నిర్వహించే ప్రదేశమని పలువురు ఆగ్రహం ఆర్ టి సి డ్రైవర్ లు తీవ్ర ఆగ్రహం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న జమ్మికుంట పోలీస్ జమ్మికుంట పట్టణంలో చాల ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోకుండా తీవ్ర రద్దీ ప్రదేశం బస్టాండ్ అన్నదానాలు చేడంవల్ల ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎలాంటి అనుమతులు లేకుండా ఎవ్వరికి ఇష్టం వచ్చినట్లు ఇలాంటి కార్యక్రమాలు చేయడం నిత్యం ప్రమాదాలకు సామాన్య ప్రజలు గురికాక తప్పడంలేదు ఇ రోజు జమ్మికుంట పట్టణంలోని బస్టాండ్ ప్రదేశంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు ఇ అన్నదాన కార్యక్రమాం వాళ్ళ జమ్మికుంట బస్టాండ్ ఏరియాలో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు మరియు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి . ఆర్ టీ సి డ్రైవర్ లు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు ఈ కాలంలో జమ్మికుంట పట్టణంలో వరుస రోడ్డు ప్రమాదాలు గురవుతున్న పట్టనట్టు గ ఇలాంటి కార్యక్రమాలు నిథాయం రద్దీ వుండే ప్రదేశాలలో చేయడం వాళ్ళ సామాన్య ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికి కారణం అవుతున్నారు . ఈ రోజు నిర్వహించిన ఇ కార్యక్రం పై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు కానీ ఏం పట్టనట్టుగా జమ్మికుంట పోలీస్ మాత్రం రోడ్డు ప్రక్కన వున్నా ద్విచక్ర వాహనాలను ఫోటోలు తీస్తూ చెలాన్లు ఫైన్ వేస్తున్నారు .

## జమ్మికుంట విద్యోదయ శ్రీ చైతన్య పాఠశాలపై ఎంఈఓ ఫిర్యాదు చేసిన గట్టు సాయిరాం

తొలిఅడుగు, హుజురాబాద్, మే 16 : విద్యోదయ పాఠశాల గౌరవ యేబుసి రామస్వామి గారు అకాల మరణం తర్వాత మార్పు చెందిన యజమాన్యం శ్రీ చైతన్య కార్పొరేట్ సంస్థకు వత్తాసు పలుకుతూ ఇంటిగ్రేట్ కావడం జరిగింది అని ప్రచారం చేస్తూ ఓడింగ్ పెట్టుతు విద్యార్థుల తల్లి దండ్రులను తప్పుదోవ పట్టిస్తున్నారు కాబట్టి జమ్మికుంట లో శ్రీ చైతన్య విద్యోదయ పాఠశాల ఉన్నదా లేదా తెలియజేయగలరని లేనిచో విద్యోదయ పాఠశాల పైన మరియు శ్రీ చైతన్య పాఠశాల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కి ఫిర్యాదు చేసినారు ఈ సందర్భగా గట్టు సాయిరాం గారు మాట్లాడుతూ జమ్మికుంటలో కార్పొరేట్ విద్యాసంస్థలకు గాని విద్యావ్యవస్థకు గాని ఆస్కారం లేదని అద్భుతమైన విద్యను జమ్మికుంట లోని వివిధ పాఠశాలలు అందిస్తున్నాయని ఎట్టి పరిస్థితుల్లో జమ్మికుంటలో కార్పొరేట్ విద్యా వ్యవస్థ జోక్యాలు చేస్తే సహించే ప్రసక్తి లేదు అట్టి కార్పొరేట్ విద్యావ్యవస్థకు వత్తాసు పలికే యాజమాన్యాలు ప్రజా ప్రతినిధులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించడం జరిగింది. ఇలాంటి కార్పొరేట్ విద్యాసంస్థల పైన విద్యార్థులు తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని ఇట్టి పాఠశాలలను జమ్మికుంట నుంచి తరిమికొట్టాలని మాట్లాడడం జరిగింది లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాము.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## నూతన వధూవరున ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్



తొలిఅడుగు, హుజురాబాద్, మే 16 : జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్ అనూష ల వివాహ వేడుకలు జమ్మికుంట పట్టణంలోని స్వాతి గార్డెన్స్ లో శుక్రవారం రోజున జరగగా కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లు హాజరై నూతన వధూవరులైన చెన్నవేన రమేష్ అనూష దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంబాల రాజు మ్యాకమల్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి గేదెల మృతి



తొలిఅడుగు, ధర్మపురి, మే16 : పెగడపల్లి మండలంలోని నంచర్ల గ్రామంలో గత రాత్రి ఈదురు గాలులతో వ్యవసాయ బావులకు వెళ్లే విద్యుత్ వైర్లపై చెట్టు పడి విద్యుత్ స్తంభాలు విరిగి కింద పడగా ఈరోజు ఉదయం అనుకోకుండా కొత్త రవీందర్ వరాల సంపత్ కత్తి లచ్చయ్యకు చెందిన మూడు గేదెలు అటువైపు మేతకు వెళ్లగా కిందపడి ఉన్న వైర్లకు తగిలి విద్యుత్ సరఫరాతో అక్కడికక్కడే మృతి చెందాయి అట్టి విషయం తెలిసిన వెంటనే పెగడపల్లి ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అక్కడికి వెళ్లి రెవిన్యూ మరియు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వగా మోకపైకి రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ విద్యుత్ లైన్మెన్ రామ్ సంజీవ్ గారు వచ్చి పరిశీలించి పంచనామా నిర్వహించారు గేదెలు మృతి చెందిన బాధిత రైతులు అక్కడికి వచ్చిన అధికారులతో ఒక్కో గేద విలువ అందాల 80,000/- రూపాయలు ఉంటుందని మాకు గవర్నమెంట్ ద్వారా పూర్తిగా వాటికి సరిపడా ఆర్థిక సహాయం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మేకల రాయమల్లు దండు రమేష్ ఏలుపుల రాములు సల్కం గీత పలువురు రైతులు ఉన్నారు.

## సెన్సెక్స్ 1200 పాయింట్ల వృద్ధి



తొలిఅడుగు, కొనుగోళ్ల మద్దతుతో దలాల్ స్ట్రీట్ భారీ లాభాల్లో సాగింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలతో గురువారం ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత ర్యాలీ చేశాయి. దేశీయంగా ద్రవ్యోల్బణం తగ్గుదలకు తోడు వడ్డీ రేట్లు తగ్గొచ్చనే అంచనాల నేపథ్యంలో సూచీలు రాణించాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 1200 పాయింట్లు లేదా 1.48 శాతం పెరిగి 82,530కి చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 395 పాయింట్లు లేదా 1.60 శాతం లాభంతో 25,062 వద్ద ముగిసింది. నిఫ్టీ ఫైనాన్సియల్ 1.3 శాతం, ఆటో 1.9 శాతం, ఐటి 1.2 శాతం, మెటల్ 1.7 శాతం చొప్పున లాభపడ్డాయి. స్మాల్ క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు 0.7 శాతం చొప్పున రాణించాయి. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.5.05 లక్షల కోట్లు పెరిగి రూ.439.94 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్ మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్, ఎటర్నల్, మారుతీ సుజుకీ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి.

## హిజ్రా ఆత్మహత్య



తొలిఅడుగు, బూర్గంపాడు, మే 16 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ముసలమడుగు గ్రామంలో హిజ్రా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. కాగా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హార్పిక్ డ్రైన్‌ఎక్స్ పర్ట్ తో విప్లవాతామకమైన ఆవిష్కరణను ప్రారంభించిన హార్పిక్

తొలిఅడుగు, ప్రముఖ అంతర్జాతీయ వినియోగదారు ఆరోగ్యం మరియు పరిశుభ్రతా కంపెనీ రెకిట్, సరికొత్త హార్పిక్ డ్రైన్ ఎక్స్ పర్ట్ తో తమ డ్రైన్ క్లీనర్ శ్రేణిలో విప్లవాత్మకమైన కొత్త సూత్రీకరణను విడుదల చేసింది. ఈ నవీన ఉత్పత్తి సౌకర్యాన్ని పునః నిర్వచిస్తోంది, కేవలం 15 నిముషాల్లోగే కిచెన్ డ్రైన్స్ అడ్డంకులను తొలగించే భారతదేశపు అత్యంత వేగవంతమైన డ్రైన్ క్లీనర్‌లి తో వినియోగదారులకు కేటాయిస్తుంది. భారతదేశపు అత్యంత విశ్వశనీయమైన పరిశుభ్రత బ్రాండ్స్ లో ఒకటి, హార్పిక్ ఎల్లప్పుడూ తమ రోజూవారీ సమస్యల కోసం ఆధునిక పరిష్కారాలతో లక్షలాది కుటుంబాల పై ఎల్లప్పుడూ దృష్టి కేంద్రీకరిస్తుంది. సరికొత్త హార్పిక్ డ్రైన్‌ఎక్స్ పర్ట్ తో, బ్రాండ్ ఇప్పుడు కిచెన్ క్లాగ్స్ కోసం భారతదేశపు అత్యంత ఉన్నతంగా మరియు వేగవంతంగాలి డ్రైన్ ను శుభ్రం చేసే ఆవిష్కరణను మార్కెట్ కు తెచ్చింది. మూసుకుపోయిన డ్రైన్స్ సాధారణమైన కుటుంబపు సవాలు. ఇది దైనందిన జీవితానికి ఆటంకం కలిగిస్తుంది. సంప్రదాయబద్ధమైన పరిష్కారాలైన ప్లంజర్స్, వైర్స్ మరియు గృహ పరిష్కారాలైన బేకింగ్ సోడా లేదా వేడి నీరు వంటివి చాలా సమయాన్ని వృధా చేస్తాయి, గందరగోళంగా ఉంటాయి మరియు ప్రభావవంతంగా ఉండవు. ప్లంబర్ ను పిలవడం మరింత ఆలస్యానికి మరియు అసౌకర్యానికి దారితీస్తుంది, మరింత నిరాశను




కలిగిస్తుంది. దీనిని పరిష్కరించడానికి, హార్పిక్ డ్రైన్‌ఎక్స్ పర్ట్ ఆధునిక సూత్రీకరణ వినియోగదారులకు శక్తివంతమైన, వేగవంతమైన మరియు ఇబ్బంది లేని డ్రైన్-క్లీనింగ్ అనుభవం అందిస్తోంది. ఇది కేవలం 15 నిముషాల్లోనే కిచెన్ కు సాధారణ పరిస్థితిని పునరుద్ధరిస్తోంది, పనితీరు మరియు సౌకర్యం కోసం కొత్త కొల ప్రమాణాన్ని నెలకొల్పుతుంది.

## బడ్జెట్ కార్ల సెగ్మెంట్‌లో పోటాపోటీ.. ది బెస్ట్ కారు ఏదంటే?

తొలిఅడుగు, భారతదేశంలో జనాభాపరంగా ముందు వరుసలో ఉంటుంది. ఈ జనాభాలో కూడా మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో మధ్యతరగతి కుటుంబాలకు సొంత కారు అనేది ఓ కల. కాబట్టి ఇలాంటి మధ్యతరగతి ప్రజలను ఆకట్టుకునేందుకు అన్ని కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లను రిలీజ్ చేస్తూ ఉంటాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ కంపెనీలు అయిన టాటా మోటర్స్, మారుతీ సుజుకీ కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లను రిలీజ్ చేశాయి. ముఖ్యంగా టాటా టియాగోతో మారుతీ సుజుకీ వ్యాగన్ ఆర్ పోటీ పడుతుంది. టాటా టియాగో బేస్ వేరియంట్ ధర రూ.5.70 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. మారుతి సుజుకి వ్యాగన్ ఆర్ బేస్ వేరియంట్ ధర రూ.6.60 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. అయితే టాటా టియాగో, మారుతి సుజుకీ వ్యాగన్ ఆర్ రెండూ అధునాతన ఫీచర్లతో అందుబాటులో ఉన్నాయి. టాటా టియాగోలో 10.25 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ ఇతర ఫీచర్లు ఉన్నాయి. అయితే వ్యాగన్ ఆర్‌లో సెమీ-డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, 8 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ప్రయాణికుల భద్రత విషయానికి వస్తే టాటా మోటార్స్ టియాగో కారులో ముందు భాగంలో ఎయిర్‌బ్యాగ్‌లు, ఏబీఎస్, ఈఎస్‌సీ, ట్రాక్షన్ కంట్రోల్, ఇతర భద్రతా లక్షణాలతో ఆకట్టుకుంటుంది. ఈ కారు గ్లోబల్ ఎన్‌సీఏపీలో ఫోర్ స్టార్ భద్రతా రేటింగ్‌ను సాధించింది. మరోవైపు మారుతి సుజుకీ వ్యాగన్ ఆర్ ఇటీవల ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణిక లక్షణంగా అప్ డేట్ చేసింది. అలాగే ట్రాక్షన్ కంట్రోల్, ఏబీఎస్, ఈఎస్‌సీ వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి. టాటా టియాగోలో 1.2 ఎల్ ఇన్‌లైన్ త్రీ-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజన్ ఉంది. అందువల్ల 82 బీహెచ్‌పీ శక్తిని 113 ఎన్‌ఎం పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు ఫైవ్-స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎంటీ గేర్‌బాక్స్‌తో వస్తుంది. అలాగే ఈ కారు ఇంజన్ సీఎన్‌జీ ఎంపికతో కూడా అందుబాటులో ఉంది.



మరోవైపు వ్యాగన్ ఆర్ కొనుగోలుదారులు 1.0 ఎల్ ఇన్లైన్ మూడు సిలిండర్ల పెట్రోల్ ఇంజిన్ లేదా 1.2 ఎల్ ఇన్లైన్ నాలుగు సిలిండర్ల పెట్రోల్ ఇంజిన్ నుంచి నచ్చినదాన్ని ఎంచుకోవచ్చు. రెండు ఇంజన్లు 5-స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎంటీ గేర్‌బాక్స్‌తో వస్తాయి. అయితే సీఎన్‌జీ ఎంపిక మాత్రం 1.0 ఎల్ ఇంజిన్‌తో మాత్రమే అందుబాటులో ఉంది. మారుతి సుజుకి వ్యాగన్ ఆర్, టాటా టియాగో రెండూ భారతీయ కొనుగోలుదారుల ప్రసిద్ధ ఎంపికలు అని నిపుణులు చెబుతున్నారు. అయితే కొనుగోలుదారులు మరింత భద్రత, మెరుగైన ఫీచర్లను కోరుకుంటే టాటా టియాగోను పరిగణించడం ఉత్తమమని పేర్కొంటున్నారు. ప్రాధాన్యత విశ్వసనీయత, ఇంజిన్ మెరుగుదల, ఇంధన సామర్థ్యం గురించి కారును కొనుగోలు చేసే వారైతే మారుతి సుజుకి వ్యాగన్ ఆర్‌ను ఎంచుకోవచ్చని పేర్కొంటున్నారు.

# బెంగళూరుకు ఊరట
# ఐదుగురు విదేశీ ప్లేయర్లు రాక

తొలిఅడుగు, ఐపిఎల్ పునఃప్రారంభ సీజన్‌లో ఆడేందుకు ఒక్కొక్కరు బయల్దేరి భారత్‌కు చేరుతున్నారు. ప్లే ఆఫ్స్ బరిలో ఉన్న బెంగళూరు ఫ్రాంచైజీ స్టార్ బౌలర్ హేజిల్ వుడ్‌తో పాటు డేంజరస్ ఓపెనర్ ఫిలిప్ సాల్ట్, విధ్వంసక ఆటగాడు టిమ్ డేవిడ్, పేసర్ రొమారియో షెపర్డ్, ఆల్‌రౌండర్ లియాం లివింగ్‌స్టోన్‌లు గురువారం బెంగళూరు చేరుకున్నారు. బెంగళూరు జట్టు ఇంకా మూడు లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది. మే 17న కోల్‌కతాతో, మే 23న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో, మే 27న లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది. ఈసారి బెంగళూరు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న విరాట్ కోహ్లీ, పటిదార్, ఓపెనర్ సాల్ట్, కుర్రాడు టిమ్ డేవిడ్ .. అదే జోరు చూపిస్తే ఆ జట్టు 17ఏళ్ల కల సాకారం కావడం ఖాయం. అలాగే ఇంగ్లండ్ యువకెరటం బెథెల్ కూడా జట్టుతో కలిశాడు. మే 17న చిన్నస్వామి స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఆర్సీబీ తలపడనుంది.

టీమిండియా స్పీడ్ స్టార్, లక్నో సూపర్ జెయింట్స్ ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్ మరోసారి గాయపడ్డాడు. మయాంక్ యాదవ్ వెన్ను గాయం కారణంగా ఐపిఎల్-2025 మిగిలిన మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఈ విషయాన్ని లక్నో ఫ్రాంచైజీ గురువారం ప్రకటించింది. కాగా మయాంక్ ఈ సీజన్ మధ్యలో గాయం నుంచి కోలుకుని లక్నో జట్టులో చేరాడు. ఈ క్రమంలో కేవలం రెండు మ్యాచ్‌లు ఆడిన యాదవ్‌కు తన వెన్నుగాయం తిరగబెట్టింది. దీంతో అతడు మళ్లీ బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్‌సిఎ)కు వెళ్లనున్నాడు. ఇక మయాంక్ యాదవ్ స్థానాన్ని న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ విలియం ఓరూర్క్‌తో లక్నో భర్తీ చేసింది. మరోవైపు పంజాబ్ కింగ్స్ కూడా గాయపడిన లాకీ ఫెర్గూసన్‌కు ప్రత్యామ్నాయ ఆటగాడిని ప్రకటించింది. మరో న్యూజిలాండ్ స్పీడ్ స్టార్ కైల్ జామీసన్ పంజాబ్ తమ జట్టులోకి తీసుకుంది.



# కెరీర్ మొత్తం వివాదాలే..
# తొలిసారి ఐపీఎల్‌లో లక్కీ ఛాన్స్



తొలిఅడుగు, ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ జట్టు చాలా మంచి లయలో ఉంది. ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు మాత్రమే ఆడి 16 పాయింట్లు సాధించింది. గ్రూప్ దశలో గుజరాత్ టైటాన్స్ ఇంకా 3 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. కాబట్టి ఆర్సీబీ ప్లేఆఫ్స్‌కు చేరుకోవడానికి అతిపెద్ద పోటీదారులలో ఒకటిగా నిలిచింది. ఈ కారణంగా జట్టు ఇప్పటికే ప్లేఆఫ్స్ కోసం తన సన్నాహాలను ముమ్మరం చేసింది. నిజానికి, ఆర్సీబీ స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ జోస్ బట్లర్ ప్లేఆఫ్ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడు. గుజరాత్ కూడా అతని స్థానంలో ఆటగాడిని ప్రకటించింది. వివాదాలతో సుదీర్ఘ చరిత్ర ఉన్న బట్లర్ స్థానంలో గుజరాత్ ఒక ఆటగాడిని ఎంపిక చేయడం గమనార్హం. గుజరాత్ టైటాన్స్ జట్టులో జోస్ బట్లర్ స్థానంలో శ్రీలంక వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ కుశాల్ మెండిస్‌ను చేర్చుకున్నట్లు ప్రకటించింది. కుసల్ మెండిస్ మే 26న గుజరాత్ జట్టులో చేరనున్నాడు. ఈ కారణంగా అతను పాకిస్తాన్ సూపర్ లీగ్ నుంచి నిష్క్రమించాలని నిర్ణయించుకున్నాడు. నిజానికి,ూూ 2025లో, అతను క్వెట్టా గ్లాడియేటర్స్ తరపున ఆడుతున్నాడు. కానీ, ఐపీఎల్ లాగానే, పీఎస్‌ఎల్ సస్పెన్షన్ తర్వాత, అతను తన దేశానికి తిరిగి వచ్చాడు. ఇప్పుడు పీఎస్‌ఎల్‌ను వదిలి ఐపీఎల్‌లో ఆడాలని నిర్ణయించుకున్నాడు. అతను తొలిసారి ఐపీఎల్‌లో భాగం కాబోతున్నాడు. కుశాల్ మెండిస్‌కు వివాదాలతో సుదీర్ఘ చరిత్ర ఉంది. 2021 సంవత్సరంలో, అతను మొత్తం జట్టు ప్రాణాలను ప్రమాదంలో పడేశాడు. నిజానికి, అప్పుడు శ్రీలంక జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లింది. కరోనా కారణంగా జట్టు బయో-బబుల్‌లోనే ఉండాల్సి వచ్చింది. కానీ ఆ సమయంలో, కుశాల్ మెండిస్, ఇద్దరు తోటి ఆటగాళ్లతో కలిసి, బయో-బబుల్‌ను బ్రేక్ చేసి హోటల్ నుంచి బయటకు వెళ్లాడు. అతను దర్హామ్ వీధుల్లో తిరుగుతూ కనిపించాడు. ఆ తర్వాత శ్రీలంక క్రికెట్ బోర్డు ఈ ముగ్గురు ఆటగాళ్లపై కీలక చర్యలు తీసుకుని అంతర్జాతీయ క్రికెట్ నుంచి ఒక సంవత్సరం పాటు నిషేధించింది.

# ఐపిఎల్ 2.0కు సర్వం సిద్ధం



తొలిఅడుగు, భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అర్ధాంతరంగా నిలిచి పోయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) సీజన్ 2025 శనివారం పునఃప్రారంభం కానుం ది. మధ్యలోనే ఆగిపోయిన ఐపిఎల్‌ను సరికొత్త షెడ్యూల్‌తో తిరిగి నిర్వహించనున్నారు. శనివారం ప్రారంభమయ్యే ఐపిఎల్ రెండో దశ జూన్ 3న జరిగే ఫైనల్‌తో ము గుస్తోంది. ఈసారి లీగ్ దశతో కలుపుకుని మొత్తం 17 మ్యాచ్‌లు జరుగనున్నాయి. లీగ్ దశలో 13 మ్యాచ్‌లు ఉండగా నాలుగు ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఉన్నాయి. రెండో దశ ఐపిఎల్‌ను ఏడు వేదికల్లో నిర్వహించనున్నారు. బెంగళూరు, లక్నో, ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, జైపూర్,అహ్మదాబాద్‌లు ఈసారి ఐపిఎల్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. చెన్నై, హైదరాబాద్, చండీగఢ్ నగరాలకు ఐపిఎల్ మ్యాచ్‌లు నిర్వహించే అవకాశం దక్కలేదు. హైదరాబాద్, చెన్నైలలో జరగాల్సిన మ్యాచ్‌లను ఇతర వేదికలకు మార్చా రు. అంతేగాక ప్లేఆఫ్ మ్యాచ్‌లు కూడా ముం దుగా ప్రకటించిన వేదికల్లో కాకుండా ఇతర చోట్ల నిర్వహించాలని బిసిసిఐ భావిస్తున్నట్టు సమాచారం. ఇక రెండో దశ ఐపిఎల్ మ్యాచ్‌ల కోసం బిసిసిఐ భారీ ఏర్పాట్లు చేసింది. శనివారం జరిగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. ఆదివారం జరిగే మ్యాచుల్లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో గుజరాత్ జెయింట్స్, రాజస్థాన్ రాయల్స్‌తో పంజాబ్ కింగ్స్ తలపడుతాయి. గుజరాత్ మ్యాచ్‌కు ఢిల్లీ, పంజాబ్ మ్యాచ్‌కు జైపూర్ ఆతిథ్యం ఇస్తున్నా యి. సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో మూడు లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది. మే 19న లక్నోతో, మే 23న బెంగళూరుతో హైదరాబాద్ ఆడుతుంది. ఇక మే 25న ఢిల్లీలో కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో తలపడుతుంది. తొలి దశ షెడ్యూల్‌లో కోల్‌కతాతో ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్ జరగాల్సి ఉంది. సవరించిన షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్ ను ఢిల్లీకి మార్చారు. ధర్మశాలలో ఢిల్లీ, పంజాబ్ జట్ల మధ్య అర్ధాంతరంగా నిలిచి పోయిన మ్యా చ్‌ను మళ్లీ మొదటి నుంచి నిర్వహించనున్నారు.

# ఇంగ్లండ్ పర్యటనకు శ్రీచరణి



తొలిఅడుగు, ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత మహిళలజట్టును భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు (బిసిసిఐ) ప్రకటించింది. బిసిసిఐ ప్రకటించిన జట్టులో వైఎస్‌ఆర్ జిల్లాకు చెందిన శ్రీచరణి వన్డే, టి20 జట్టులో చోటు దక్కించుకుంది. ఇటీవలే శ్రీలంక పర్యటనతో అరంగేట్రం చేసిన శ్రీచరణి.. తన అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకొని ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక కావడం విశేషం. ఇక భారత మహిళల క్రికెట్ జట్టు ఈ ఏడాది జూన్‌లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో భాగంగా ఆతిథ్య ఇంగ్లండ్‌తో ఐదు టీ20లు, మూడు వన్డేల సిరీస్‌లో భారత్ తలపడనుంది. ఈ క్రమంలో ఇంగ్లండ్‌తో వైట్‌బాల్ సిరీస్‌లకు భారత జట్టును బిసిసిఐ సెలక్షన్ కమిటీ గురువారం ప్రకటించింది. ఈ రెండు సిరీస్‌లలో భారత కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్‌గా స్మృతి మంధాన వ్యహరించనున్నారు. అదేవిధంగా ఇంగ్లండ్ టూర్‌కు స్టార్ ప్లేయర్లు శ్రేయాంక పాటిల్, రేణుకా సింగ్ గాయాల కారణంగా దూరమయ్యారు. శ్రేయాంక చేతి వేలి గాయంతో, రేణుకా మోకాలి గాయం కారణంగా జట్టుకు దూరంగా ఉన్నారు. అలాగే వన్డే జట్టు నుంచి కశ్వీ గౌతమ్‌ను సెలక్టర్లు తప్పించారు.

# ముంబై ఇండియన్స్‌లోకి ఇద్దరు స్టార్ క్రికెటర్లు



తొలిఅడుగు, భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు చల్లబడిన నేపథ్యంలో తాత్కాలికంగా రద్దైన ఐపిఎల్ మళ్లీ ప్రారంభంకానుంది. అయితే కొన్ని కారణాల వల్ల పలువురు విదేశీ ఆటగాళ్లు తిరిగి ఐపిఎల్‌లో పాల్గొనేందుకు రాలేకపోతున్నారు. కొంతమంది ఆటగాళ్లు ముందు చేసుకున్న ఒప్పందం ప్రకారం మే 27 వరకే అందుబాటులో ఉంటామని తేల్చి చెప్పేశారు. ఈ నేపథ్యంలో మెగా వేలంలో అమ్ముడుపోని ఇతర ఆటగాళ్లతో స్వల్పకాలిక ఒప్పందాలు చేసుకొని తమ జట్ల లోకి తీసుకోవడానికి ఫ్రాంచైజీలకు బిసిసిఐ అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో ముంబై ఇండియన్స్ జట్టు ఇద్దరు ఆటగాళ్లతో ఇప్పటికే ఒప్పందం కుదుర్చుకుంది. ర్యాన్ రికల్టన్, విల్ జాక్స్ వాళ్ల దేశాలకు ప్రాతినిధ్యం వహించాల్సి ఉండటంతో వాళ్ల స్థానంలో జానీ బెయిర్‌స్టో, రిచర్డ్ గ్లీసన్‌ని ముంబై జట్టులోకి తీసుకుంది. బెయిర్‌స్టో గత సీజన్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్ తరపున ఆడాడు. కానీ, 2025 ఐపిఎల్ వేలంలో అతన్ని తీసుకొనేందుకు ఎవరు ఆసక్తి చూపించలేదు. ఇక రిచర్డ్ గ్లీసన్ 2024 ఐపిఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున రెండు మ్యాచులు మాత్రమే ఆడాడు. మరి రికల్టన్, విల్ జాక్స్‌ల స్థానంలో వస్తున్న బెయిర్‌స్టో, రిచర్డ్ గ్లీసన్ ఏ మేరకు రాణిస్తారో చూడాలి.